జోహార్ వైఎస్సార్

వాడవాడలా మహానేతకు కార్యకర్తలు, అభిమానుల ఘన నివాళి



34వ వార్డులో పేద మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ తోట పద్మావతి తదితరులు

అల్లిపురం: దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం నియోజకవర్గంలో వాడవాడలా కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.

34వ వార్డులో..

అచ్చియ్యమ్మపేట జంక్షన్‌లో గల వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సీనియర్ నాయకులు లింగం శ్రీనివాసరావు, దూడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

33వ వార్డులో..

వార్డు వైఎస్సార్‌సీపీ నాయకుడు పచ్చిరిపల్లి రాము ఆధ్వర్యంలో కుమ్మరివీధిలో గల అతని కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు ముత్తాబత్తుల రమేష్ పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. వార్డు నాయకులు పీవీఎస్ రెడ్డి, పులి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పాల శ్రీహరిరెడ్డి ఆధ్వర్యంలో..

వైఎస్సార్‌సీపీ నాయకుడు పాల శ్రీహరిరెడ్డి ఆధ్వర్యంలో 33వ వార్డు నాయకులు యల్లంకి చిన్నమ్మలు, కణితి బ్రహ్మం, పిల్లి శివ, బీచ్‌రోడ్డులో గల డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

30వ వార్డులో..

మహారాణిపేట: మంగళవారం 30వ వార్డులో అధ్యక్షుడు దశమంతుల మాణిక్యాలరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్సార్ వర్ధంతికి మాజీ ఎమ్మెల్యే



33వ వార్డులో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ముత్తాబత్తుల రమేష్, పచ్చిరిపల్లి రాము



41వ వార్డులో మహానేత వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న పూర్ణిమ, శ్రీధర్

వాసుపల్లి గణేష్‌కుమార్ హాజరై మహానేత రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం 500 మంది మహిళలకు చీరలు, పళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ 30వ వార్డు ఇన్‌చార్జి దసమంతుల చిన్ని, ఎస్సీ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు కోనశంకర్, ఆర్టీఐ విశాఖ జిల్లా అధ్యక్షుడు వద్దాది దిలీప్, నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు తాటి రవి తేజ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకుల శ్యామ్, మైనారిటీ విభాగం అధ్యక్షుడు గౌస్, బీసీ సెల్ అధ్యక్షుడు సురకల వేణు, యూత్ ప్రెసిడెంట్ బంగారు బాబ్జి, విశాఖ జిల్లా మహిళా విభాగం జాయింట్ సెక్రటరీ దశమంతల రామలక్ష్మి, వార్డు మహిళా అధ్యక్షురాలు సురిని రాము, సంతోష్, వార్డు ఎస్సీ సెల్ అధ్యక్షురాలు దశమంతుల సంతోషి కుమారి, పిల్ల బాలు, రెడ్డి జగన్, రమేష్, కళ్యాణి, మణి, మీనా, తిరుమల జ్యోతి, శ్రీనాథ్, సునీత, మాడుగుల నారాయణ, బండి దుర్గాప్రసాద్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



బీచ్‌రోడ్డులో డాక్టర్ వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న శ్రీహరిరెడ్డి తదితరులు

35వ వార్డులో..

జగదాంబ: సంక్షేమ సృష్టికర్త డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి అని నియోజకవర్గం సమన్వయకర్త వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. మంగళవారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా 35వ వార్డులో వార్డు అధ్యక్షుడు కనకరెడ్డి ఆధ్వర్యంలో గాజులవీధిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సెక్రటరీ ఆదివిష్ణురెడ్డి, సౌత్ మైనార్టీ, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు సువార్తరాజు, మల్ల బుజ్జి, కర్రిరాము, యాళ్ల రమణమ్మ, నాగిరెడ్డి, రమేష్‌రెడ్డి, పోలవరపు రమణమ్మ, కనకమ్మ, అలపన రమణమ్మ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

39వ వార్డులో..

జీవీఎంసీ 39వ వార్డు అధ్యక్షుడు ముజీబ్‌ఖాన్ ఆధ్వర్యంలో దివంగత నేత వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తిత్తి కృష్ణ, షీలార్, ఆది, మాధురి, కనకరత్నం, ఈశ్వరి, రాజేష్, కమల్, రమణ, రవి తదితరులు పాల్గొన్నారు.

మహానేతకు ఘన నివాళులు..

దాబాగార్డెన్స్: మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్‌కుమార్ బీచ్‌రోడ్డులో వైఎస్సార్ విగ్రహం వద్ద నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. మహానేత విగ్రహానికి పలువురు నాయకులతో కలిసి నివాళులర్పించారు.



30వ వార్డులో పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్



39వ వార్డులో మహానేతకు నివాళులు అర్పిస్తున్న ముజీబ్‌ఖాన్ తదితరులు

సేవా కార్యక్రమాల్లో వాసుపల్లి..

అనంతరం నియోజకవర్గ పరిధి జగదాంబ జంక్షన్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి 29వ వార్డు అధ్యక్షుడు పీతల వాసు నేతృత్వంలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో వాసుపల్లి గణేష్‌కుమార్, పార్టీ క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బొల్లవరపు జాన్‌వెస్లీతో కలిసి పేదలకు వస్త్రాలు అందజేశారు. పేదలకు కార్పొరేట్ విద్య, వైద్యం ఉచితంగా అందించిన ఘనత వైఎస్సార్ కుటుంబానికే దక్కుతుందన్నారు. వైఎస్సార్ అడుగు జాడల్లో తామంతా నడుస్తామని వాసుపల్లి తెలిపారు. కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం కార్యదర్శి కనకల ఈశ్వర్, పార్టీ నాయకులు బెవర మహేష్, బొండాడ వెంకటరమణ, గుమ్మడి చంద్రమౌళి, నీలాపు లక్ష్మి, ఆరుగుల రాజ్‌కుమార్, గొర్రిపోటి శివ, తమ్మినేని శ్రీను, కొయ్య చిన్ని, మేడిసెట్టి రూప, పడాల సూర్యకుమార్, ఉరికిటి శివ, సారిపిల్లి రమణేశ్వర్, చెంబు సుధాకర్, వాకడ కనకరాజు, పీతల రాజు, లంకే మహేశ్వరి, పీతల వినయ్, చైతన్య, చందక ధనలక్ష్మి, కమల, మంగ, బోర వెంకటలక్ష్మి, శివ, మధు, నొడగల శివ, పెంటయ్య, చందక భాస్కరరావు, సనపల రవీంద్రభరత్, షరీఫ్, ముజీబ్‌ఖాన్, లండా రమణ, కంటుముచ్చు సాగర్, సలాది భాను, వాసుపల్లి బంగారమ్మ, షకీల్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

27వ వార్డులో..

జీవీఎంసీ 27వ వార్డులో ఆ వార్డు అధ్యక్షుడు నీలాపు సర్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో దొండపర్తి



బీచ్‌రోడ్డులోని మహానేత విగ్రహానికి నివాళులర్పిస్తున్న పిల్లి సంతోష్‌రెడ్డి తదితరులు



27వ వార్డులో వైఎస్సార్‌కు నివాళులు అర్పిస్తున్న జాన్‌వెస్లీ, నీలాపు సర్వేశ్వరరెడ్డి తదితరులు

రామాలయం వద్ద మహానేత రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పార్టీ క్రిస్టియన్ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జాన్‌వెస్లీ పాల్గొని మహానేత వైఎస్సార్‌కు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వార్డు నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. బీచ్‌రోడ్డులో ఉన్న మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి వైఎస్సార్‌సీపీ సింగపూర్ కో కన్వీనర్ పిల్లి సంతోష్‌రెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

41వ వార్డులో..

కంచరపాలెం: జీవీఎంసీ 41వ వార్డులో జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ దివంగత నేత వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనాథలకు అన్నదానం, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, కన్వీనర్లు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వరద బాధితులకు సింహాద్రి టీఎంటీ సాయం



వరద బాధితులకు రగ్గులు, బిస్కెట్ ప్యాకెట్లు అందజేస్తున్న సింహాద్రి టీఎంటీ సభ్యులు

దాబాగార్డెన్స్: ఇటీవల వరద ముంపునకు గురైన ఎన్‌టీఆర్ జిల్లా ఎ.కుంద్రు మండలం చీమల పాడు పెదతండా ప్రజలకు, గోదావరి పుష్కర్ ఘాట్ వద్ద జీవిస్తున్న పేదలకు రగ్గులు, బిస్కెట్ ప్యాకెట్లు, రస్కులు, చీరలు సింహాద్రి టీఎంటీ సభ్యులు జి.వెంకటేశ్వర హరి, టీవీడీ దాస్ అందజేశారు. వరదల వంటి విపత్కర పరిస్థితులు వచ్చేటప్పుడు సాయం అందించేందుకు సింహాద్రి టీఎంటీ ముందుంటుందని ఆ సంస్థ ఎండీ బండి సురేష్‌కుమార్, డైరెక్టర్ వీవీ కృష్ణారావు తెలిపారు. ఆర్‌కే బీచ్ కాళీమాతా ఆలయం నుంచి ఇన్‌కమ్ ట్యాక్స్ డిప్యూటీ కమిషనర్ (రిటైర్డ్) రవి శంకర్, వద్దాది అప్పలరాజు, కందుకూరి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో వరద బాధితుల సహాయ బృందం గత ఆదివారం బయల్దేరి వెళ్లి వరద బాధితులకు వస్తువులు అందజేసింది.

108 శ్రేణిలోకి మరో కొత్త వాహనం



జెండా ఊపి కొత్త వాహనాన్ని ప్రారంభిస్తున్న జీవీఎంసీ స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు

మహారాణిపేట: విశాఖ జిల్లాకు మరో కొత్త 108 వాహనం సమకూరింది. భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (బీహెచ్ఎస్‌పీఎల్) ఆధ్వర్యంలో నడుస్తున్న 108 సర్వీస్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో అధునాతన అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్ట్ (ఏఎల్ఎస్) వాహనాన్ని సమకూర్చింది. మంగళవారం స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం ఆవరణలో ఈ వాహనాన్ని జీవీఎంసీ స్పోర్ట్స్ డైరెక్టర్ ఈ.అప్పలరాజు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో 108 వ్యవస్థ జిల్లా మేనేజర్ ఎం.సురేష్, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ సయ్యద్ సమీర్, మెడికల్ టెక్నీషియన్ ఈశ్వరరావు, పైలెట్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



స్మార్ట్ రేషన్ కార్డులు అందజేస్తున్న డీఎస్‌వో భాస్కరరావు

మహారాణిపేట: స్మార్ట్ రేషన్ కార్డులను డీఎస్‌వో వి.భాస్కరరావు మంగళవారం పంపిణీ చేశారు. సర్కిల్ వన్ కంచరపాలెం, బర్మా క్యాంప్‌లలో ఈ కార్యక్రమం జరిగింది. ఈనెల 31లోపు పొందలేని వారు సంబంధిత రేషన్ డిపోలకు వెళ్లి వేలిముద్రలు వేసి రేషన్ కార్డులు తీసుకోవాలని డీఎస్‌వో వివరించారు. అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారులు(ఏఎస్‌వో) పర్యవేక్షణలో చెకింగ్ ఇన్‌స్పెక్టర్లు (సీఐ), సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్‌వో భాస్కరరావు మాట్లాడుతూ అన్ని రేషన్ డిపోల్లో కార్డులు ఉంటేనే సరుకులు ఇస్తారన్నారు. 5,17,155 కార్డులకు గాను 1,76,100 కార్డులు పంపిణీ జరిగిందన్నారు.

మెగా ఐ క్యాంప్‌నకు విశేష స్పందన



మెగా ఐ క్యాంపును ప్రారంభిస్తున్న నిర్వాహకులు

దాబాగార్డెన్స్: రౌండ్ టేబుల్ ఇండియా, లేడీస్ సర్కిల్ ఇండియా బేనర్, వైజాగ్ నైట్స్ రౌండ్ టేబుల్ 225, వైజాగ్ నైట్స్ లేడీస్ సర్కిల్ 189 సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం డాబాగార్డెన్స్‌లో ఉన్న కార్యాలయంలో మెగా ఐ క్యాంప్ నిర్వహించారు. బెంగళూరు నుంచి వచ్చిన కంటి స్పెషలిస్టులచే 4 నుంచి 10వ తరగతి చదువుతున్న పలువురు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ స్వేచ్ఛ అనే ఆర్టీఐ నినాదానికి అనుగుణంగా విద్యార్థుల శ్రేయస్సే లక్ష్యంగా ఈ శిబిరం నిర్వహించినట్టు చెప్పారు. 507 మంది విద్యార్థులు, 48 మంది పాఠశాల సిబ్బందికి స్క్రీనింగ్ నిర్వహించినట్టు చెప్పారు. అవసరం ఉన్న వారికి కళ్లద్దాలు పంపిణీ చేశారు.

కొనసాగుతున్న మిషన్ జ్యోతిర్గమయ



వృద్ధుడిని కూతురికి అప్పగిస్తున్న షెల్టర్ మేనేజర్ జ్యోతిర్మయి

అల్లిపురం: పోలీస్ కమిషనర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బెగ్గర్ ఫ్రీ సిటీగా విశాఖను ఆవిష్కరించే మిషన్ జ్యోతిర్గమయ కార్యక్రమం విజయవంతంగా నడుస్తోంది. దీంట్లో భాగంగా శ్రీకాకుళం జిల్లా మాచవరానికి చెందిన శివ చెంచులక్ష్మి (56) హార్బర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తిరుగుతుండగా పోలీస్ హెడ్ కానిస్టేబుల్ సురేష్ కుమార్, కానిస్టేబుల్ ఈశ్వర్ ఆమెను గుర్తించి టీఎస్ఆర్ కాంప్లెక్స్ షెల్టర్‌కి తీసుకెళ్లారు. ఏయూటీడీ షెల్టర్ మేనేజర్ జ్యోతిర్మయి ఆమెకు మహిళల వసతి గృహంలో ఆశ్రయం కల్పించారు. అలాగే కాన్వెంట్ జంక్షన్‌లో 65 సంవత్సరాల వృద్ధురాలు మానసిక పరిస్థితి సరిగా లేక బిచ్చమెత్తుకుంటూ తిరుగుతుంటే హార్బర్ పోలీస్ ఈశ్వర్ బాబు ఆమెను గమనించి ఏయూటీడీ సిబ్బందికి సమాచారం అందజేశారు. కేర్ టేకర్ దేవీ ప్రసాద్ ఆమెకు మహిళల వసతి గృహంలో ఆశ్రయం కల్పించారు. సాలిపేటలోని విశాలాంధ్ర బుక్ షాప్ వద్ద భిక్షాటన చేస్తున్న సారిక అప్పారావు (74)ను టీఎస్ఆర్ కాంప్లెక్స్‌లో గల ఏయూటీడీ నిరాశ్రయ వసతి గృహానికి అప్పగించారు. అతని వివరాలు తెలుసుకున్న షెల్టర్ మేనేజర్ జ్యోతిర్మయి అతని కుమార్తె రావడ అపర్ణకు 2వ పట్టణ పోలీసులు శివకుమార్, నారాయణరావు సమక్షంలో అప్పగించారు. కుమార్తె సమక్షంలో అతనికి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు.

మహిళకు వాసుపల్లి ఆర్థిక సాయం

దాబాగార్డెన్స్: జీవీఎంసీ 36వ వార్డుకి చెందిన సాన అలివేలు మంగకి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మంగళవారం రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఉద్యోగం పోయిందన్న బాధ, ఆర్థిక ఇబ్బందుల వల్ల మతిస్థిమితం కోల్పోయి గత కొద్ది రోజులుగా మానసిక రోగుల ఆస్పత్రిలో చికిత్స పొంది, ఇంటికి చేరుకున్న ఆమెను వార్డు అధ్యక్షుడు మహ్మద్ షకీల్ ద్వారా వాసుపల్లి వెళ్లి పరామర్శించారు. ఆమెకు భరోసా కల్పించారు. సొంత నిధుల నుండి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సనపల రవీంద్రభరత్, పార్టీ నాయకులు కంటుముచ్చు సాగర్, వార్డు అధ్యక్షుడు షకీల్, కిషోర్, చెన్నా శ్రీధర్, జమీల్, సుబ్రహ్మణ్యం, ఆరుగుల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మహిళకు ఆర్థిక సాయం చేస్తున్న వాసుపల్లి గణేష్‌కుమార్

ఉల్లాసంగా.. ఉత్సాహంగా



కోల్‌కతా విద్యార్థులు నగరంలో సందడి చేశారు. ఎడ్యుకేషన్ టూర్‌లో భాగంగా విశాఖకు విహార యాత్రకు వచ్చారు. వీరు మంగళవారం జగదాంబ జంక్షన్ వద్ద రోడ్డు దాటుతుండగా సాక్షి కెమెరా క్లిక్ మనిపించింది.

- ఫొటో : సాక్షి ఫొటోగ్రాఫర్

పారిశుధ్యం నిర్వహణ ఇలాగా?



పోలీస్ బ్యారెక్స్ జంక్షన్ అధ్వానంగా మారింది. నడిరోడ్డు మధ్యలోనే దుస్తులు పడేశారు. అవి రోజుల తరబడి అక్కడే ఉన్నా జీవీఎంసీ సిబ్బంది వాటిని తొలగించకపోవడం పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

- ఫొటో : సాక్షి ఫొటోగ్రాఫర్.

23 వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు

ఎంవీపీ కాలనీ : టీటీడీ ధర్మప్రచార పరిషత్ విశాఖ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23 వరకు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎంవీపీలోని కార్యాలయ సిబ్బంది వెల్లడించారు. టీటీడీ ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల పేరిట విశాఖ, అల్లూరి, అనకాపల్లి జిల్లాల్లోని దేవాలయాల్లో పలువురు ఆధ్యాత్మికవేత్తల భజనలు, ఉపన్యాసాలు, కుంకుమార్చనలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ నెల 2 నుంచి 23వ తేదీ వరకు వీటిని నిర్వహిస్తామని, పూర్తి వివరాలకు ఎంవీపీ కాలనీలోని టీటీడీ ధర్మప్రచార పరిషత్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

పవిత్రోత్సవాలు ప్రారంభం



పవిత్రాలకు పూజలు చేస్తున్న అర్చకులు

దాబాగార్డెన్స్: ఉత్తరాంధ్ర కల్పవల్లి, విశాఖ వాసుల ఆరాధ్యదైవం కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం సాయంత్రం పవిత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, అజస్ర దీపారాధన, మృత్సంగ్రహణం, అంకురారోపణ, నీరాజన మంత్ర పుష్పం జరిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కె.శోభారాణి, పర్యవేక్షణాధికారి కనకరాజు, దాత సుంకర రవీంద్ర, వేదపండితులు, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం



మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

మహారాణిపేట: జిల్లాలో కొత్తగా పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల ప్రోత్సాహకాలు అందిస్తామని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. ఔత్సాహికులకు 18 ప్రభుత్వ శాఖల అనుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి ఎప్పుడైనా తనను సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వి.ఆదిశేషు, సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సీడబ్ల్యూసీకి ఐఐఏఎం బీ స్కూల్ విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులతో ఆచార్య కృష్ణమోహన్ తదితరులు

ఎంవీపీ కాలనీ : ప్రతిష్టాత్మక ఛేంజ్ మేకర్స్ – వరల్డ్ కప్ (సీడబ్ల్యూసీ)కి ఎంవీపీ కాలనీ ఐఐఏఎం బిజినెస్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు స్కూల్ డైరెక్టర్ జనరల్ ఆచార్య కృష్ణమోహన్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను స్కూల్ యాజమాన్యం తరపున అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యునైటెడ్ నేషన్స్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ సంస్థ వన్ మిలియన్ ఫర్ వన్ బిలియన్ (1ఎం1బీ) ప్రోగ్రామ్‌లో భాగంగా ఈ ఎంపికలు చేసినట్లు తెలిపారు. డాక్టర్ వరలక్ష్మి సీరమ్ నేతృత్వంలో కిచెన్ గ్రీన్ టీమ్ ప్రాజెక్టు ద్వారా తమ విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. తుది జాబితాలో 50 మంది విద్యార్థులు ఎంపికై న్యూయార్క్‌లోని యునైటెడ్ నేషన్స్ కార్యాలయంలో జరిగే 1ఎం1బీ యాక్టివేట్ ఇంపాక్ట్ సమ్మిట్‌లో పాల్గొంటారని తెలిపారు. ప్రస్తుతం తుది పోటీకి తమ బీస్కూల్ విద్యార్థులు సిద్ధమవుతున్నట్లు వెల్లడించారు.

కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన



అష్టదళ పద్మారాధనలో సిరులతల్లి

దాబాగార్డెన్స్: బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం 108 స్వర్ణపుష్పాలతో అష్టదళ పద్మారాధన నిర్వహించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కె శోభారాణి, ఏఈవో రాజేంద్రకుమార్, వేదపండితులు, అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



లక్ష కుంకుమార్చనలో పాల్గొన్న ఉభయదాతలు

కనకమహాలక్ష్మికి లక్ష కుంకుమార్చన..

కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో జరిగిన లక్ష కుంకుమార్చనలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజలో పాల్గొనదలిచే భక్తులు రూ.10 వేలు చెల్లించినచో వారి తరఫున నలుగురు దంపతులు పాల్గొనవచ్చని ఆలయ ఈవో కె.శోభారాణి తెలిపారు. పూజా సామగ్రి దేవస్థానమే సమకూరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో కె. రాజేంద్రకుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పవిత్ర కార్యం.. అన్నప్రసాద వితరణ

దాబాగార్డెన్స్: రంగిరీజువీధిలో ఆర్ఆర్ బాయ్స్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్‌కుమార్ పాల్గొని భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ముందుగా స్వామిని దర్శించుకుని పూజలు జరిపారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ గణనాథుని ఉత్సవాల్లో భాగంగా భక్తులు, పేదలకు అందించే ఈ ప్రసాద వితరణ ఎంతో పవిత్రమైనదని చెప్పారు. అటువంటి అన్నదాన కార్యక్రమంలో తాను కూడా భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. నియోజకవర్గ ప్రజలకు గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కంటుముచ్చు సాగర్, సనపల రవీంద్రభరత్, వార్డు అధ్యక్షుడు షకీల్, కిషోర్, చెన్నా శ్రీధర్, జమీల్, సుబ్రహ్మణ్యం, ఆరుగుల రాజ్‌కుమార్, చోడిపిల్లి శివ, కనకమహాలక్ష్మి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



అన్నదానంలో పాల్గొన్న వాసుపల్లి గణేష్‌కుమార్

ఎమ్మెల్యే సారూ.. మా అంగన్‌వాడీ తరలించకండి

అల్లిపురం: ఎమ్మెల్యే సారూ.. మా అంగన్ వాడీని తరలించకండి అంటూ వార్డు మాజీ కార్పొరేటర్ పచ్చిరిపల్లి లక్ష్మీరాము నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. 2011లో కుమ్మరివీధి కమ్యూనిటీ హాల్ వెనుక వైపు అంగన్‌వాడీ కేంద్రాన్ని జీవీఎంసీ కేటాయించింది. అప్పటి నుంచి అంగన్‌వాడీ కేంద్రం నడుస్తోంది. ఈ అంగన్‌వాడీ కేంద్రం స్థానిక బాలింతలు, గర్భిణులకు అనుకూలంగా ఉంది. దీనిని ఖాళీ చేయమని వార్డు కార్పొరేటర్ బీశెట్టి వసంతలక్ష్మి అంగన్‌వాడీ సిబ్బందికి తెలిపారని సమాచారం. వారం రోజుల్లో ఖాళీ చేయాలని చెప్పారని, లబ్ధిదారులకు చెబితే తాము దూరం రాలేమని, అంగన్‌వాడీ కేంద్రం అక్కడే ఉంచాలని వారు డిమాండ్ చేస్తున్న మేరకు ఈ లేఖ రాస్తున్నట్లు లక్ష్మీరాము తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని, అంగన్ వాడీని అక్కడే ఉంచాలని ఆమె కోరారు.